ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

BIRTHDAY & WEDDING CAKES
Specialists
KARACHI BAKERY
మోజంజాహి మార్కెట్ సికింద్రాబాద్ బ్యాంక్ ఎదుట, హైదరాబాద్ ఫోన్ 48502
(Khan & Sons)

వాణ్యానికు ధాన్యానికు మన్నికకు గుర్తుచేయండి
గణేష్ రోలింగ్ షట్టర్స్ తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-8-1024 తిలక్‌రోడ్ సికింద్రాబాద్-8 ఫోన్ 77757

సంపుటి : 13 సంచిక 295 * సికిందరాబాద్ 19—8—1973 అదివారం * 4 పేజీలు : 14 పైసలు

యుద్ధఖైదీలు, బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీల సమస్యలపై చర్చలు ప్రారంభం

సంప్రదింపులు ప్రయోజనకరంగా ఉన్నట్టు హక్సార్ వాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (పి.టి.ఐ యు ఎన్ ఐ)

భారత-పాక్ ప్రతినిధి వర్గాల మధ్య నేడిక్కడ ప్రారంభమైన రెండవ విడత చర్చలలో బాంగ్లాదేశ్ యుద్ధఖైదీల విచారణ బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీ జాతీయుల పునరావాసం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుసున్నది.

యుద్ధఖైదీల సమస్యకాక మానవతా సమస్యలన్నీ పరిశీలనకు వచ్చే విధంగా చర్చల పరిధిని స్వయం చేయడానికి పాకిస్తాన్ విముఖత చూపడంవల్ల తొలి రోజు చర్చలు మందగతిన పడవలసి యు ఎస్ ఐ. తెలుపుతున్నది

నాలుగున్నర గంటలపాటు రెండు సమావేశాలలో జరిగిన చర్చలు ప్రయోజనకరమైనవని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హక్సార్ వ్యాఖ్యానించగా పాక్ ప్రతినిధివర్గనాయకుడు చర్చల సరళిపై ఎటి వ్యాఖ్యానమూ చేయనిరాకరించారు

పాక్ ప్రతినిధివర్గ సభ్యులు రేపు ఆగ్రా చూడడానికి వెళుతున్నారు కాబట్టి చర్చలు తిరిగి పోమవారంనాడు కొనసాగుతాయి

శ్రీ అజీజ్ అహమద్ ఆగ్రా వెళ్ళాలని నిర్ణయించుకోలేదు వెళ్ళకపోతే లాంఛన ప్రాయంగా కొన్ని సమావేశాలు జరుగవచ్చు

ఇవాళ సాయంకాలం చర్చలఅనంతరం భారత ప్రతినిధివర్గ సభ్యులు వరసగా సంప్రదించుకొంటూ ఉండడ ప్రతిభా విశేషకులు చూశారు

ప్రధాని శ్రీమతి గాంధీ తమ కార్యాలయం ప్రక్క హాలులో ఉదయ-పూట చర్చలు జరుగుతున్నంతసేపు కార్యాలయంలో కూర్చొని ఉన్నారు చర్చల సరళిని గురించి శ్రీ హక్సార్ ఆమెకు వివరించి ఉంటారు

శ్రీ హక్సార్ నేడొక ప్రకటన చేస్తూ నిన్న లేదా రావల్పిండి చర్చలు ధోరణిపట్ల అసంతృప్తి కలుగజేశాయని వాఖ్యానించారు

పాకిస్తాన్ ప్రతినిధి వర్గం సభ్యులు రేపు ఆగ్రా చూడడానికి వెళుతున్నారు కాబట్టి చర్చలు తిరిగి పోమవారంనాడు కొనసాగుతాయి

శ్రీ అజీజ్ అహమద్ ఆగ్రా వెళ్ళాలని నిర్ణయించుకోలేదు వెళ్ళకపోతే లాంఛన ప్రాయంగా కొన్ని సమావేశాలు జరుగవచ్చు

ఇవాళ సాయంకాలం చర్చలఅనంతరం భారత ప్రతినిధివర్గ సభ్యులు వరసగా సంప్రదించుకొంటూ ఉండడ ప్రతిభా విశేషకులు చూశారు

ప్రధాని శ్రీమతి గాంధీ తమ కార్యాలయం ప్రక్క హాలులో ఉదయ-పూట చర్చలు జరుగుతున్నంతసేపు కార్యాలయంలో కూర్చొని ఉన్నారు చర్చల సరళిని గురించి శ్రీ హక్సార్ ఆమెకు వివరించి ఉంటారు

శ్రీ హక్సార్ నేడొక ప్రకటన చేస్తూ నిన్న లేదా రావల్పిండి చర్చలు ధోరణిపట్ల అసంతృప్తి కలుగజేశాయని వ్య

పంచాంగం

ఆదివారం - ఆగస్టు 19

స్వస్తిశ్రీ శాంద్రమాన ప్రమాదినామ సంవత్సరం శ్రావణకృష్ణ పంచమి ఉదయం గం 7-35 నిముషాల వరకు తదుపరి షష్ఠి అశ్వని రాత్రి గం 8-40 నిముషాల వరకు తర్వాత భరణి వర్జ్యం రాత్రి గం 10-49 నిముషాల నుండి గం 12-28 నిముషాల వరకు

దినమంతయూ సర్వసాధారణంగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్కూళ్ళు కాలేజీలకూ, క్షౌరానికి సంబంధించిన విషయములకూ గృహప్రవేశమందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము కాదు

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభప్రదములు ఉద్యోగ ప్రయత్నములకూ శుభముకాదు

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థిరము, షేర్లు ధర తగ్గును నూనెలు నూనె గింజలు పతి ఒనపదార్థ యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం, 19 ఆగస్టు 1973

వికసిత సువార్తా పుష్పాంజలి

క్రమశిక్షణం మూడు సంవత్సరాల పాటు దేశంలోని కార్మిక వర్గాలవారు సమ్మెల గురించీ యాజమాన్య వర్గాలవారు "లాకౌట్ల" గురించీ ఆలోచించకుండా తదేకంగా శ్రమించి వస్తూత్పత్తిని పెంచాలని రాష్ట్రపతి వి వి గిరి మొన్నటి స్వాతంత్ర్యదినోత్సవ సందేశంలో ఉద్బోధించారు:- యావద్భారతంలోనూ రైలింజను పనివారి సమ్మె అప్పుడే ముగిసింది - అది రాష్ట్రపతి మనస్సులో మెదిలి ఉండాలి - ప్రస్తుత పరిస్థితిలో ఎటువంటి సమ్మెలైనా సరే తగవని శ్రీ వి వి గిరి తరుచుగా హెచ్చరిస్తున్నారు - స్వాతంత్ర్యోత్సవదినం మర్నాడు ఢిల్లీలోని పెద్ద ఆనువృత్తులన్నింటిలోనూ నర్సులు నిరవధికంగా సమ్మె ప్రారంభించారు - వేతనాలు పెంచాలనీ, డెన్సు అలవెన్సూ లాండ్రీ అలవెన్సూ హెచ్చించాలనీ కోరుతూ సమ్మె మొదలుపెట్టారు - ఆ మర్నాటినుండి అంటే శుక్రవారంనుండి బొంబాయిలోనూ మహారాష్ట్రలోనూ గవర్నమెంటు మునిసిపల్ ఆసుపత్రుల "రెసిడెంట్" డాక్టర్లు సుమారు 2 వేల మంది సమ్మె ప్రారంభించారు - అధికవేతనాలూ ఇతోధిక సౌకర్యాలూ కావాలంటున్నారు.- ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రెసిడెంటుగారు యీ డాక్టర్ల సమ్మెపట్ల సానుభూతి ప్రకటించారు - సమ్మె కొనసాగుతున్నది

అధికధరలకు వ్యతిరేకంగా భోపాల్‌లో విద్యార్థులు మూడు రోజులపాటు నడిపిన ఉద్యమ ఫలితంగా మొన్న శుక్రవారంనాడు పోలీసులు కాల్పులు జరిపారు - కాల్పుల్లో 10 మంది మరణించారు.- భోపాల్‌లో కర్ఫ్యూ విధించారు - పరిస్థితి నిమ్మళంగా ఉందని అదుపులో ఉందని అధికారులన్నారు:- ఉద్యమ సమయంలో 150 మంది "దుష్ప్రవర్తకులను" పోలీసులు అరెస్టు చేశారు.- అధిక ధరల వ్యతిరేకోద్యమం పదిమంది ప్రాణాలను బలిగొన్నది

వచ్చే శుక్రవారంనాడు ఆంధ్రప్రదేశ్ మొత్తం బంద్ జరుపాలని ఉభయ కమ్యూనిస్టుపార్టీల సోషలిస్టుపార్టీ రాష్ట్రశాఖల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు - ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వ వైఫల్యంవల్ల నిరసనగా బంద్‌ను విజయవంతం చేయాలన్నారు

సెప్టెంబరు మొదటి వారంలో తమిళనాడు బంద్ జరుపాలని అక్కడి రాష్ట్రశాఖ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌నాయకులు సన్నాహాలుచేస్తున్నారు తక్కిన ప్రతిపక్షాలను వివిధ కార్మిక యూనియన్లను తమతో కలిసి రావలసిందిగా ఆహ్వానిస్తున్నారు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే గారు మొన్న విలేకరులతో మాట్లాడుతూ బాక్ మార్కెట్ వర్తకులకు సరుకు అక్రమంగా దాచేసున్నవారికి, వస్తువులు కల్తీ చేస్తున్నవారికి యావజ్జీవకారాగారశిక్ష విధించడానికి వీలుగా భారత శిక్షాస్మృతిని సవరించాలని కేంద్రాన్ని కోరనున్నటు చెప్పారు:- కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్‌గారు ఎరువులు కల్తీచేస్తున్నవారిని మొన్న హెచ్చరిస్తూ భారత రక్షణ చట్టంక్రింద వాళ్లపైన చర్యతీసుకుంటామని అన్నారు

అత్యవసర వస్తువులకు ధరలు నిర్ణయిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వ- మొన్న గురువారంనాడు భారతి రక్షణచట్టం కింద ఉత్తర్వులు జారీచేసింది - రక్షణచట్టాన్ని ప్రయోగించినా వర్తకులూ దుకాణదారులూ ఖాతరు చెయ్యలేదు - చట్టాన్ని ఒకమూలకు నెట్టి తమకు తోచిన ధరలకే వస్తువులు విక్రయిస్తున్నారు - చాలా రకాల వస్తువులు వెంటనే మార్కెటునుండి అదృశ్యమైనాయి

పెట్రోలు నాఫా లూబ్రికెంట్లు మొదలైన పెట్రోలియం పదార్థాల ధరలు పెంచాలని కేంద్రప్రభుత్వం మొన్న నిర్ణయం తీసుకున్నది.- 1 కిలోసిస్ నూనెను మాత్రం మినహాయించారు.- విదేశాలనుండి దిగుమతి అయ్యే క్రూడాయిలు ధర పెరిగినందువల్ల ఇక్కడి ధరలు పెంచక తప్పలేదట - తదితర వస్తువుల ధరలన్నీ విపరీతంగా హెచ్చుతున్న సమయంలో పెట్రోలుధర పెంచడం సమంజసం కాకున్నా గత్యంతరం లేదట - పెట్రోలుధర రాబోయే నెలలో ఇంకా ఇంకా పెరిగి డిసెంబరునాటికి లీటరు రెండు రూపాయిలు కావచ్చునట

ఢిల్లీనుండి నిన్న వెలువడిన వార ప్రకారం అయిదవ ప్రణాళికాంతానికి జనాభా పెరుగుదలను 26 శాతానికి తగ్గించడం అసంభవమని కుటుంబనియంత్రణ భావిస్తున్నదట -1947ఆగస్టు17 నాటికి మన దేశ జనాభా 35 కోట్లు - ఇరవై ఆరు సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాతి ఇవాళ దేశ జనాభా 57కోట్లు - అనగా స్వాతంత్ర్య భారతంలో జనాభా 22కోట్లు పెరిగింది - చాలుగవ ప్రణాళికాంతానికి జనాభా పెరుగుదల 89శాతం నుండి 42శాతానికి తగ్గుతుందని మొదట్లో వేసుకున్న అంచనా తారుమారైంది మహా అయితే 36 శాతానికి తగవచ్చునట - ఇప్పటికంటా ప్రారంభం కాని అయిదవ ప్రణాళిక ముగిసేనాటికి ఎంతకు తగ్గుతుందో అంచనా వెయ్యడం సాధ్యం కాదట:- డబ్బు లేనందువల్ల ఆ యిదవ ప్రణాళికలో కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు 560కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.- అయిదవ ప్రణాళికాంతానికి జనాభా

ఆహారధాన్యాల సమస్య పరిష్కారానికి ఎరువుల అధికోత్పత్తి

రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరి జనరల్ మేనేజర్ ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 18

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక బాధలకు ప్రధానకారణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి తక్కువగావడమేనని రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ కె వి అంథోనీ అన్నారు రసాయనిక ఎరువుల గనుక ఎక్కువగా వుండితుంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఫ్యాక్టరీఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ఆయన పై విధంగా అన్నారు రామగుండం ఫెర్టిలైజర్ కర్మాగారం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు ఉద్యోగులందరూ పునరంకితం కావాలని ఆయన కోరారు

వరంగల్ జిల్లాలో మొదటిపంటకు సమృద్ధిగా నీరు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్ ఆగస్టు 18

వరంగల్లు జిల్లాలోని అన్ని వ్యవసాయ వర్తకులలోకి 75 శాతం నీరువచ్చినదని వరంగల్లు జిల్లాకలెక్టర్ శ్రీ కె మారవరావు చెప్పారు

రామప్ప లక్నావరం, గణపురం సరస్సులలోకి మొదటిపంటకు కావలసిన మేర నీరు వచ్చినది కాని పాకాల సరస్సులోకి ఇంకా కావలసినంతనీరు రాలేదని శ్రీ మారవరావు చెప్పారు

మహబూబాబాద్ తాలూకాలోని అన్ని చెరువులు కుంటలు పూర్తిగా నిండినవని ఆ తాలూకాలో వ్యవసాయానికి మొదటి పంటకు నీరు పుష్కలంగా ఉందని కలెక్టర్ అన్నారు

ముత్తు జిల్లాలో ఇప్పటివరకు 60వేల ఎకరాలలో నాటువేయటం పూర్తి అయినదనీ ఇంకా నాట్లు కార్యక్రమం కొనసాగుతూందని అన్నారు మొత్తంజిల్లాలో 4446 నీటివనరులు కింద పతి సంవత్సరం 2 10 000 ఎకరాలభూమి సాగు చేయబడుతూందని ఇందులోగాను ఇప్పటివరకు 60 వేల ఎకరాలలో నాటువడిందని ఆయన చెప్పారు

పునాస పెరుగు పరిస్థితి గురించి మాట్లాడుతూ మొత్తం జిల్లాలో ప్రతి సంవత్సరం 5 96 000 ఎకరాలు సాగుచేయబడుతుందనీ అయితే ఈసంవత్సరం 5 88 వేల ఎకరాలు సాగు అయిందనీ అన్నివేరు శనగ సాగు ఉన్నదని, అన్నారు మొత్తం మీద పునాస పెరుగు పంట 50 నుండి 60 శాతంవరకు రాగలదని కలెక్టర్ అభిప్రాయపడినారు

ఉచితంగా కృష్ణాష్టక శ్లోకాల ప్రతులు పంపిణీ

హైదరాబాద్ ఆగస్టు 18

ఈ నెల 21న శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణాష్టక శ్లోకాలను పఠించి కర్తవ్యం చేయడానికి వీలుగా తలుగు పద్యరూపంలోని పద్యాలను కంచీపురంలోని కంచికామకోటిమఠం ఉచితంగా ప్రచురించింది విద్యాసంస్థ హైదరాబాదులోని మఠం మేనేజరుకు తెలియజేయవచ్చు

అమీర్‌పేటలో వైశ్యబ్యాంకుశాఖ

హైదరాబాద్ ఆగస్టు 18

వైశ్యబ్యాంకు అమీర్‌పేటలోని వైశ్య బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎమ్ ఆర్ ఆర్యవిన్న ఉదయం ప్రారంభోత్సవం చేశారు

నగరంలో ప్రారంభించిన వైశ్యబ్యాంకు శాఖలలో ఇది నాలుగవది రాష్ట్రంలో ఈ బ్యాంకుశాఖలు 24 వరకు వున్నాయి

'రాష్ట్రపతి పాలనలో ప్రభుత్వోద్యోగులకు న్యాయం జరుగలేదు'

సమాఖ్య అధ్యక్షుడు మూలి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 18 యు ఎన్ ఐ

తెలంగాణాలోని ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రపతి పాలన విధించిన నాటి నుండి ఎట్టి యత్నం జరుగలేదని తెలంగాణా ప్రభుత్వోద్యోగులసంఘం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్ బి మూలి అన్నారు

హైకోర్టు సుప్రీమ్ కోర్టులు తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా ఇచ్చిన 187 తీర్పులను పక్కకు పెట్టాలని ప్రభుత్వం అమలు చేయలేదని శ్రీ మూలి అన్నారు

రాష్ట్రాన్ని పరిపాలించాలని పార్లమెంటు నిర్ణయించుకుంటుందని ఎదురుచూస్తున్న ప్రజలకు ప్రభుత్వోద్యోగులకు రాష్ట్రపతి పాలనను పొడిగించాలని నిర్ణయించడం ఆశ్చర్యం కలిగించిందనీ సమస్యను ఈ విధంగా నానబెట్టడం సరియైనదికాదనీ ఆయన అన్నారు

పెరుగుదల శాతాన్ని 25కు దించాలంటే 2కోట్ల 74లక్షల స్టెరిలైజేషన్ ఆపరేషన్లు జరిపించాలట కోటి 2లక్షల లూప్‌లను అమర్చాలట - అంతేగాక ఒక కోటి 80 లక్షల కృత్రిమ నిరోధకసాధనాల నిరంతర వినియోగాన్ని సాధించాలట - అయితే కేటాయించిన 560 కోట్ల రూపాయల ఖర్చుతో 280 లక్షల స్టెరిలైజేషన్ ఆపరేషన్లు మాత్రమే సాధ్యమవుతాయట అయితే అదేసమయంలో తదితర జీవనావసర వస్తువుల ధరలు ఇంకా పెరిగితే ఆ మాత్రం ఆపరేషన్లు కూడా సాధ్యంకావట - ధరల పెరుగుదలవల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు కూడా తీవ్రంగా దెబ్బతింటాయట:-

మాన్యశ్రీ చవాన్‌గారు మొన్న లోక్‌సభలో కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ కడచిన పదిసంవత్సరాలలోను రూపాయి విలువ సలభై ఏడూ వాయింటే ఎనభై రెండు శాతం పడిపోయిందని అంగీకరించారు:- పారిశ్రామిక కార్మికుల జీవనవ్యయం అఖిల భారత సూచిక ప్రకారం 1962నాటికీ 1972నాటికీ రూపాయివిలువ దాదాపు సలభై ఎనిమిదిశాతం పడిపోయింది -

ఒక ప్రముఖ ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడికిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ఆయా విషయాలపై తన అభిప్రాయాలు దెబుతూ జాతీయార్థికస్థితి విమర్శకులంటున్నంత మోరంగా లేదని గట్టిగా చెప్పారు:- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇదివరకెన్నడూ లేనంత గడ్డు పరిస్థితిని 1973లో దేశం ఎదుర్కొంటున్నమాట యథార్థమేనని అంగీకరిస్తూ ఆందోళన పడవలసిన అవసరం ఎంతమాత్రమూ లేదన్నారు:- కష్టసుఖాలను సమభావంతో చూడాలని భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాలు ప్రబోధిస్తున్నప్పటికీ మన ప్రజలు ఖేదమోదాలు రెండింటినీ మోతాదుమించి ప్రదర్శించే అలవాటు నుండి బయట పడలేదన్నారు నేటి పరిస్థితిని సమగ్రదృష్టితో సమగ్రంగా నిబ్బరంగా అర్థం చేసుకోవాలని దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు:-

స్థలాలపై పరిమితి విధింపు హౌసింగ్ బోర్డు పథకాలకు అడ్డురాదు

గవర్నరు సలహాదారు వి. కె. రావు హామీ

హైదరాబాదు ఆగస్టు 18 యు ఎన్ ఐ

పట్టణ ప్రాంతాలలో నివాసస్థలాలపై రిపమితి విధి ఎచటంవల్ల ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్‌బోర్డు గృహనిర్మాణ కార్యక్రమాలకు అవరోధం ఏర్పడబోదని గవర్నరు సలహాదారు శ్రీ వి కె రావు నేడిక్కడ యూసుఫ్‌గూడాలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ పథకానికి వార భోత్సవంలోనూ అన్నారు

స్థలాలపై వెంట ఎక్కువగాలేని ఆదాయాలవారికి ఇళ్లు నిర్మించాలని శ్రీ రావు హౌసింగ్‌బోర్డును సూచించారు

పదమూడేళ్లనుండి పనిచేసున్న హౌసింగ్‌బోర్డు ఎంతో అభివృద్ధి సాధించవలసిందని మాతనో జ్ఞాపకాలతో నిర్మాణ కార్యక్రమం కొనసాగించాలని ఆయన ఉద్బోధించారు

పౌనింగ్‌శాఖ కార్యదర్శి శ్రీ బి పి ఆర్ విఠల్ సమావేశానికి అధ్యక్షత వహించగా కేటాయింపు పూర్వకంగానే రద్దు అనగా 18 కోట్లు అయిందని తెలిపారు ఇందులో కనీసావసరాల కార్యక్రమం కింద 13కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు

బోర్డుచైర్మన్ శ్రీ ఎం లోకనాథ్- పసుగిసూ ఈ సంవత్సరం కూడుకోట రూపాయలు వ్యయం కాగల గృహనిర్మాణ కార్యక్రమాలను బోర్డు నిర్వహిస్తున్నదని చెప్పారు

షాద్‌నగర్ సమీపంలో లారీ చెట్టుకు ఢీకొని ఒకరి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

షాద్‌నగర్ ఆగస్టు 18

ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలో జడ్చర్ల రోడ్డులో నిన్న తెల్లవారుజామున వెళ్లగా గోతున్న లారీ ప్రమాదవశాత్తు ఒక చెట్టుకు ఢీకొనగా ఆ లారీలోని వలసకూలీ గాయాలయ్యాయి వారిని హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చడానికి తీసుకొనివస్తుండగా గాయపడినవారిలోని ఒకవ్యక్తి మరణించాడు

స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి లక్ష్మణరావు ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు

ప్రత్యేకరాష్ట్రంఏర్పాటు తై ఆంధ్రకాంగ్రెస్ వేర్పాటువాదుల పునరుద్ఘాటన

నెలూరు ఆగస్టు 18 పి టి ఐ

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని, పరాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతనూ నిన్న ఇక్కడ సమావేశమైన నెలూరు చిత్తూరు, కడపజిల్లాల వేర్పాటు కాంగ్రెస్ వాదుల ప్రాంతీయ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

అలాగే యథాతథ రాగాల తీవ్ర పరిణామాలకు కేంద్రమే బాధ్యత వహించవలసి ఉంటుందని తీర్మానంలో హెచ్చరించారు

సమావేశానికి అధ్యక్షత వహించిన వేర్పాటువాద కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకరాష్ట్ర సాధనకోసం జీవితం త్యాగం చేయడానికైనా సిద్ధంగా నున్నానని అన్నారు వేర్పాటు మినహా తాము ఏ పరిష్కారాన్నీ కూడా ఆమోదించలేమని ఆయన పేర్కొంటారు

గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కాసువెంకట్రారెడ్డి చిత్తూరు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సి రామస్వామిరెడ్డి తిరుపతి మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ బి గురువారెడ్డి మాజీమంత్రులు శ్రీయుతులు దేవనూ స్వామి చలా సుబ్బారాయుడు కె గోపాలనాయుడు జె ఆంధ్రాఫుటు ఉపాధ్యక్షుడు శ్రీ జి సి కొండయ్య, బస్ యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ కల్వకూరి వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు

నెలూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం గోపాలకృష్ణారెడ్డి తొలుత అతిథులకు స్వాగతం చెప్పారు

ముస్లిమ్‌ల సమస్యలపై ప్రధానితో అబ్దుల్లాచర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 18 (పిటిఐ)

షేక్ అబ్దుల్లా నాయకత్వాన ముస్లిమ్ నాయకులు నేడు ఇక్కడ 90 నిమిషాలపేపు ప్రధాని ఇందిరాగాంధీతో సమావేశమయినారు

ముస్లిమ్‌ల వ్యక్తిపరమైన శాసనాలు అలిగఢ్ ముస్లిమ్ యూనివర్సిటీ వ్యవహారాలు తదితర అంశాలపై ఆ సమావేశంలో జరిగిన చర్చలు చాలా సంతృప్తికరంగా ఉన్నట్లు ఆ ప్రతినిధివర్గ నాయకుడు ఒకరు చెప్పారు

ముస్లిమ్‌ల వ్యక్తిపరమైన శాసనంలో ఎట్టిమార్పులు పరిశీలనీయ ఈ విషయంలో భయపడవలసిన అవసరంలేదని ప్రధాని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

మొత్తం భారత పథంలో ముస్లిమ్‌లు కలసిపోవడం అవసరమని ఆ ప్రతినిధి వర్గం అంగీకరించింది సంస్కరణలకు బాధ్యత తమకే వదలిపెట్టాలని ఆ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది

అలీఘడ్ ముస్లిమ్ యూనివర్సిటీవిషయంలో ఇంకా మార్పులు చేయవలసిన అవసరం ఉన్నట్లు తాను భావించడంలేదని ప్రధాని అన్నట్లు తెలుస్తున్నది

ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ తేదీలు

హైదరాబాద్ ఆగస్టు 18

బి ఏ బి ఎస్ సి పార్ట్ II పరీక్షలు అక్టోబర్ ఒకటవ తేదీ నుండి జరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం పత్రికటించింది

బి కామ్ పార్ట్ 2 పరీక్షలు అక్టోబర్ 8వ తేదీ నుండి వారంభమవుతాయి ఉస్మానియా మైటిక్ 11వ తరగతి పరీక్షలు కూడ అక్టోబర్ 8 నుండి నిర్వహిస్తారు

ఎమ్ డి ఎమ్ ఎస్ ఇంకా తదితర వైద్య పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పరీక్షలు అక్టోబర్ 29 నుండి జరుగుతాయి

ఎమ్ బి బి ఎస్ మొదటి సంవత్సరం పరీక్షలు నవంబర్ 12 నుండి ప్రారంభమవుతాయి

ఎమ్ బి బి ఎస్ రెండవ సంవత్సరం పరీక్షలను నవంబర్ 19వ తేదీ నుండి నిర్వహిస్తారు

ఎమ్ బి బి ఎస్ పి పెనల్ పరీక్షలు డిశంబర్ 3 నుండి పైనల్ పరీక్షలు 1974 జనవరి 8వ తేదీ నుండి జరుగుతాయి

విశాఖపట్టణం సూపర్ బజార్ సిబ్బంది నిరాహారదీక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 18

వేతనాలు ఇతర అలవెన్సులు పెంచాలని కోరుతూ విశాఖ సూపరుబజార్ సిబ్బంది మొన్న రిలేనిరాహారదీక్షలు పారంభించారు

సిటి ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ పరిపాలన కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి నిరాహారదీక్షా శిబిరానికి ప్రారంభోత్సవంచేసారు సూపర్ బజార్ సిబ్బందికి తమ సంపూర్ణ మద్దతును పలుకుతారు.

సైనికకూటమి దేశాలకు ఆల్జీర్స్ సభలో స్థానం ఉండదని ప్రకటన

ఆల్జీర్స్ ఆగస్టు 18 (ఎ పి)

సైనిక కూటములలోని దేశాలకు అలీన రాజ్యాల శిఖరాగ్ర సభలో పరిశీలకుల హోదాలో కూడా స్థానం కల్పించబోరని అల్జీరియా వారాసస్థ తెలిసింది

ఈ సందర్భంలో ఏదేశంపేరునూ పేర్కొనలేదు అయితే ఆహ్వాన పత్రికపైన ఆల్జీర్స్‌లో జరగనున్న ఆ సభకు హాజరయే ఎవరెవరిని పరిశీలించగలమని కుటో ఇటీవల దేశాన ప్రకటనను దృష్టిలో పెట్టుకుని ఆ స్పష్టీకరణ దేశి ఉండవచ్చని భావిస్తున్నారు

దుకాణాల సిబ్బందికి చౌకధరకు ఆహార ధాన్యాల పంపిణీ

వర్తకులకు వాసుదేవ్ విజ్ఞప్తి

సికింద్రాబాద్ ఆగస్టు 18

వర్తకులు తమ దుకాణాలలో పని చేసున్న గుమస్తాలకు చౌకధరకు ఆహారధాన్యాలను పంపిణీచేయాలని ఆంధ్రప్రదేశ్ దుకాణాల సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి వాసుదేవ్ విజ్ఞప్తి చేశారు

సికింద్రాబాద్‌లోని బట్టల వర్తకులు వెండి బంగారం వర్తకుల సంఘాలు తమ సిబ్బందికి రూపాయికి కిలో చొప్పున బియ్యాన్ని పంపిణీచేయడానికి నిర్ణయించాయట్టు ఆయన తెలియజేశారు

విశ్వబ్రాహ్మణవిద్యార్థులకు సౌకర్యం

హైదరాబాద్ ఆగస్టు 18

జంటనగరాల విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులతో చారకమాన్ వద్ద విశ్వ బ్రాహ్మణ విద్యార్థులకు మిడిల్ స్కూల్ స్థాయి వరకూ ఉచిత విద్యాబోధన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి అనంతశయనాచారి తెలియజేశారు

నగరంలో నేడు

ఉదయం 10-30 గంటలకు గోపాలమహల్ పాంతంలోని హజారీభవనవద్ద నవ్వ ముదిరాజ్ ప్రజల సంఘానికి నగర మాజీ మేయర్ శాసన సభ్యుడు శ్రీ ఎన్ లక్ష్మీనారాయణ పారంభోత్సవం చేసారు ముదిరాజ్ ఉచిత ఆస్పత్రికి మాజీ మంత్రి డాక్టర్ ఎమ్ ఎస్ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేసారు డిప్యూటీ స్పీకర్ శ్రీ సి జగన్నాథరావు సంఘం నియమావళిని ఆవిష్కరించారు

* ఉదయం 10 గంటలకు ఉస్మాన్‌గంజ్ ధర్మశాల ఆవరణలో జంటనగరాల దుకాణాల గుమాస్తాల పత్యేక సమావేశానికి శ్రీ పి వాసుదేవ్ అధ్యక్షత వహిస్తారు

* ఉదయం 10 గంటలకు కోఠిలోని విశ్వ బ్రాహ్మణ యువజన సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం.



19-8-1973 నుండి 25-8-1973 వరకు

రచన - ప్రొఫెసర్ మూర్తి ఎం ఎ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/2 దయానందనగర్ విద్యానగర్ హైదరాబాద్ 44

గ్రహస్థితి

కుజుడు మేషంలో
శని కేతువులు మిధునంలో,
బుధుడు కర్కాటకంలో,
రవి సింహంలో,
శుక్రుడు కన్యలో,
రాహువు ధనుస్సులో,
గురుడు మకరంలో
చంద్రుడు మేష వృషభ, మిధునాల్లో

మేషం

(అశ్విని భరణి కృత్తిక 1 మే 15 నుండి జూన్ 14 వరకు) -

ఏ విషయ లోనూ తొందరపాటు పనికిరాదు పరిస్థితుల మిమ్మల్ని నిరుత్సాహపరచేవిగా ఉండవచ్చు కాని వాస్తవానికి మీకెట్టి హాని కలుగదు వృత్తులలో వ్యాపారాలలో అభివృద్ధికి మీరుదేనన పయత్నాలు వాయిదా పడతాయి ఖర్చులకు సరిపోయేంత ఆదాయం లేకపోవడం మీమనస్సుకు ఆందోళన కలిగిస్తుంది పనులలో పురోగతి కలిగించాలంటే పనులు లాభదాయకంకాకపోవచ్చు మీకుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

వృషభం

(కృత్తిక 2 3 4 రోహిణి మృగశిర 1 2 మే 15 నుండి జూన్ 14వరకు) -

శ్రమ హెచ్చుగానున్నా అందుకుతగ్గ ఫలితం ఉండటంవల్ల మీ మనస్సుకు ఊరట లభిస్తుంది మంగళ బుధవారాలలో మీరు తలపెట్టుకున్న పనులు ఏకాంతయినా పయోజనకరంకాగలవు సాహిత్య కళా రంగాలలో మీ పతిభకు రాజమార్గం ఏర్పడుతుంది వ్యాపారాలలో భాగస్వాములతగాదాలు రాకుండా జాగ్రత్తపడటం అవసరం కోర్టు వ్యవహారాలు మీకు అనుకూల ఫలితాలనే ఇవ్వగల్గుతాయి

మిధునం

(మృగశిర 3 4, ఆర్ద్ర పునర్వసు 1 2 3 జూన్ 15 నుండి జూలై 14 వరకు) -

గత రెండు మాసాలుగా మిమ్మల్ని చికాకు పరుస్తున్న విషయాలు కప్పుడు మీకు సముఖ కాగలవు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలన్నింటిలోనూ ఉన్నతస్థాయి గల మీ మిత్రుల సహాయసహకారాలు లభిస్తాయి వృత్తులు వ్యాపారాలు అభివృద్ధినిస్తాయి ఉద్యోగాలలో ఉన్నవారు కూడా తమ అధికారుల మెప్పుకు పాత్రులగుతారు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి మీ ఆలోచనలకుమి చిరకాలం ఎదురుతిరుగుతాయి మీ చేతికి అందుతుంది వృత్తివ్యాపారాలలో మార్పులకై పయత్నించడానికి ఇది సమయం కాదు ఉద్యోగులు తమ అధికారుల మెప్పును పొందడానికై నిర్విరామంగా కృషి చేయవలసి ఉంటుంది పౌర్ణమి మంగళ బుధవారాలలో మీ గృహానికి సన్నిహిత బంధువులు విచ్చేసి మిమ్మల్ని ఆనందపరుస్తారు

సింహం

మఘ, పుబ్బ ఉత్తర 1 ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 14 వరకు

ముందు ముందు మీ అభివృద్ధికి ఉపయోగించే వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి ఈ వారమంతా మీ చేతికి ఎడో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడ వల్ల మీరు అతి-దినంత మొత్తాన్ని నిలువ చేసుకోనే వీలుండదు కుజ, శనివారాలలో మీగృహానికి సన్నిహిత బంధువుల రాకవల్లఆనందం లభిస్తుంది వృత్తివ్యాపారాలు క్రమక్రమాభివృద్ధిని సాధిస్తాయి పయత్నాలు లాభదాయకం కాగలవు

కన్య

(ఉత్తర 2 3 4 హస్త చిత్త 1 2 సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14వరకు

పరిస్థితులు మీకు ఎన్నో విధాల అనుకూలంగాఉంటూ మిమ్మల్ని ఉత్సాహపరుస్తాయి మీరు తలపెట్టిన కార్యక్రమాలు మీకు విజయాన్నే చేకూర్చగలుగుతాయి కాని దానివల్ల మీరు అహంభావపూరితులు కారాదు మిమ్మల్ని చూసి ఓర్వలేనివ్యక్తులు కూడా కొందరుంటారు వారిపట్ల అప్రమత్తతతో వ్యవహరించడం అవసరం బాహ్యాలాపాలలో తొందరపాటు కూడదు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

తుల

[చిత్త 3 4, స్వాతి విశాఖ 1 2 3 అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు]

తాత్కాలికంగా మీ పయత్నాలకు అవరోధాలు ఏర్పడినా మీరు మీ పట్టుదల కారణంగా విజయాన్ని సాధించగల్గుతారు మీ కార్యక్రమాలన్నింటిలోనూ ఉన్నతస్థాయిగల మిత్రుల సహకారం లభిస్తుంది ఆదివారం మంగళవారాలలో మీకు అధికమైన మిత్రులతో అదాయం లభించేవీలున్నది స్పెక్యులేషన్ రాజకీయాలు మీకు అనుకూల ఫలితాలనియగలవు వస్త్రాలలో వ్యాపారాలలో అభివృద్ధికి దోసే పయత్నాలు వాయిదా పడతాయి పయాణాలలో శ్రమ కలుగుతుంది

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ జ్యేష్ఠ డిసెంబరు 15 నుండి డిసెంబరు 14వరకు)

ఉద్యోగాలలో అభివృద్ధికి మీరు చేసున్న పయత్నాలు విజయవంతం కాగలసూచనలున్నాయి ఎమోషన్‌తో పాటు బుద్ధి కూడా తగ

లోక్‌సభ సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్.ఐ)
ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ సమావేశాలను మూడు రోజులు పొడిగించారు ఈ సమావేశాలు సెప్టెంబర్ 5వ తేదీవరకు కొనసాగుతాయి.

పాక్ వరద బాధితులకు అమెరికా సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 18 (ఎ పి)
పాకిస్తాన్ వరద బాధితుల సహాయానికి పదిలక్షల రూపాయల చెక్కును అమెరికా దౌత్యాధికారి నిన్న ఇస్లామాబాద్‌లో అందజేశారు

లా సా
స్పెషల్ టీ
లం సా
చాకొలెట్ టీ
ఒకసారి ప్రయత్నించి
రుచి చూడండి
మళ్ళీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్

మెట్‌పల్లి పంచాయితీ సమితి సిబ్బంది బైఠాయింపు సమ్మె

ఉద్యోగిపై రైతుల దౌర్జన్యంపట్ల నిరసన

హైదరాబాద్ ఆగస్టు 18
ఆఫీసులో తన విధులు నిర్వహిస్తున్న వి స్తరణాధికారి కార్యాలయానికి పోరుమల్ల గ్రామానికి చెందిన కొందరు రైతులు దౌర్జన్యం జరపడంపట్ల నిరసనగా మెట్‌పల్లి పంచాయితీసమితి సిబ్బంది ఈ నెల 14 నుండి బైఠాయింపు సమ్మె జరుపుతున్నారు దౌర్జన్యం జరిపినవారిపై తగినచర్యలు గైకొనాలని జిల్లాకలెక్టరుకు ఇతర అధికారులకు అభ్యర్థనలు పంపారు

నేడు నవోదయ సంస్థ వార్షికోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 18
నవోదయ సాహితి సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవ సందర్భంగా రేపు సాయంత్రం ఏడు గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగే సభలో 'జీవనాడి' వార్షిక సంచిక పదుదల జేస్తారని, ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీచర్ శ్రీ వీరస్వామి పాల్గొంటారని ఆ సంస్థ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఆ కార్యక్రమానంతరం సాంస్కృతిక ప్రదర్శన ఉంటుంది

'జీవనాడి' అనే మాస పత్రికను నిషేధించడమేకాక ప్రజా సమస్యలపై ఆ సంస్థ సాంస్కృతిక ప్రదర్శనలను, వక్తృత్వ పోటీలనూ నిర్వహిస్తున్నట్టు ఆ ప్రకటనలో తెలిపారు

యూరన్ మర్చంట్ హమాలీల యూనియన్

హైదరాబాద్, ఆగస్టు 18
తెలంగాణా యూనిక్ మర్చంట్ హమాలీ యూనియన్ సర్వసభ్య సమావేశం 12వ తేదీ ఆదివారం జరిగి ఈ క్రింది కార్యవర్గ సభ్యుల ఎన్నికైనారు

శ్రీ కాటం యాదయ్యగౌడ్ అధ్యక్షత వహించారు

శ్రీ కాటం యాదయ్యగౌడ్ అధ్యక్షులు శ్రీ బి అంజయ్య ఉపాధ్యక్షులు, శ్రీ జి గందయ్య ఉపాధ్యక్షులు శ్రీ డి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి, శ్రీ చెక్కల వెంకటయ్య అర్గనైజర్ సెక్రటరీ శ్రీ దిగం మల్లయ్యకాయింట్ సెక్రటరీ శ్రీ ఎం వెంకటయ్య కోశాధికారి

మువ్వురు మండల సభ్యులుకూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

విశాఖపట్టణం జిల్లా గ్రామాధికారుల సమ్మె

ఆంధ్రభూమి విలేకరి
విశాఖపట్టణం, ఆగస్టు 18
విశాఖపట్టం జిలాకు చెందిన 3600మంది గ్రామాధికారులు ఇతర ఉద్యోగులు మొన్న సమ్మె ప్రారంభించినట్టు ఆంధ్ర గ్రామాధికారుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దోణం రాజు సత్యనారాయణ చెప్పారు

గ్రామాధికారులు ఇతర సిబ్బంది నియామకం విషయంలోను తొలగింపు విషయంలోను జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా వీరు సమ్మెకు తలపడినట్టు ఆయన చెప్పారు

వీరి సమస్యలగురించి చర్యాపు జరిపి చాలా సర్యులపకు అవసరచర్యలు గైకొనడానికి వీలుగా రెవిన్యూశాఖకు పంపించిన ఒక సభ్యుని నియమించాలని ఆయన కోరారు

కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి ఈనెల 28వ ఆంధ్ర గ్రామాధికారుల సంఘకార్యవర్గం ఇక్కడ సమావేశమవుతుంది

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ శ్రీ కె అయ్యవిశ్వనాథం అండ్ కంపెనీ
18-8-1973

తల్లి కొన్నులు	145-00	160-00
పత్తి	112-00	114-00
పసుపు	350-00	490-00
కందులు	160-00	170-00
ఎర్ర కందులు దిన్నవి	140-00	150-00
పెసలు	150-00	170-00
మినుములు	160-00	170-00
శనగలు	198-00	200-00
ఉలవలు	120-00	180-00
తెల్లమద్ద	145-00	215-00
పల్లీలు	125-00	126-00
తిదలు	112-00	118-00
మక్కకొన్నులు	124-00	125-00
మిర్చి	360-00	415-00
వింతపండు	350-00	415-00
ఎల్లిగడ్డ	150-00	280-00
ఉల్లిగడ్డ	75-00	85-00
కుసుమలు	225-00	230-00
నువ్వులు	400-00	540-00
ఆముదాలు	255-00	265-00
పెద్ద కందిపప్పు	235-00	240-00
చిన్న కందిపప్పు	210-00	230-00
మినపపప్పు	245-00	246-00
పెసరపప్పు	260-00	278-00
శనగపప్పు	225-00	230-00
పిరిశనగపప్పు	205-00	215-00
ధనియాలు	205-00	215-00
ఇలాకాయ	300-00	360-00

హైదరాబాద్ టెలిఫోన్స్

1974- హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీలో ప్రకటనలు

హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ 1974 సంచికలో వచ్చుటకు ప్రకటనలు కోరబడుచున్నవి

వివరాలకు వ్రాయండి
డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్ (ప్రకటనలు)
హైదరాబాద్ -500088
లేదా
ఫోన్ 50228

బహిరంగ వేలం

హైదరాబాద్, లోటస్ కిలాసిస్ శ్రీమతి ఇందిరాబాయి నుండి ఇన్‌కంటాక్స్ బాకీలు రు: 1 40 166 మరియు వడ్డీ ఇతర అర్చులు రాబట్టుకొనుటకు హైదరాబాద్ టాక్స్ రికవరీ ఆఫీసర్ కార్యాలయం: టాక్స్ రికవరీ ఇన్‌స్పెక్టర్, శ్రీ సి హెచ్ శంకరయ్యచే ఇ.టి ఆదేశంలో 28-8-1973 తేది శనివారం 11-00గంటలకు బహిరంగ వేలంలో హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని నెం. 3-6-166 ఇంటిని అమ్మబడును అమ్మకం పూర్తయిన వెంటనే పాట పెట్టిన 25% అక్కడే చెల్లించి మిగతా పైకం అమ్మకం తేదీ నుండి 15రోజులలోపు జిల్లాచవలను ఏదో ఇతర సమాచారం అమ్మకం నియమనిబంధనలు యీ కార్యాలయం నుండి పొందవచ్చును లేదా ఇంటి పైన అంటి చిన యీ కార్యాలయ నోటీసుబోర్డుపైన అంటించిన అమ్మకం పాక్షిక నోటీసులో చూచుకోవచ్చును

ఆర్ భాస్కర్‌రావు
టాక్స్ రికవరీ ఆఫీసర్- III
ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్
హైదరాబాద్



Al/ads/Be9T

ప్రకటన

మా సైకిల్ అండ్ రిక్షా టైర్ అండ్ ట్యూబ్‌కు హైదరాబాద్ జిల్లా మరియు జంట నగరాలకు డిస్ట్రిబ్యూటర్లుగా

మెసర్స్ మోహన్ అండ్ మనోహర్ ఎంటర్‌ప్రైజస్

3 5-170 నారాయణగూడ (శాంతి టాకీసువద్ద)
హైదరాబాద్ 500029
వారిని

నియమించామని తెల్పుపుటకు సంతోషిస్తున్నాము.

డీలర్లు: ఖాతాదార్లు తమకు కావలసినవాటిని పైన పేర్కొన్న డిస్ట్రిబ్యూటర్లనుండి పొందవచ్చును

బ్రైమ్ స్టోన్ రబ్బర్ ప్రొడక్ట్స్ (ప్రై) లిమిటెడ్.

కాసాపురం గుంటకల్ ఆం. ప్ర

(A A)

పైవేటుగా హాజరు కావచ్చును

(1) బి ఎ బి కామ్ బి ఎస్‌సి. పార్ట్ I నవంబర్ 73
(2) బి ఎ బి కామ్ పార్ట్ II నవంబర్ 74
(3 ఇంటర్మీడియేట్ (ఆర్ట్స్ అండ్ కామర్స్) ఏప్రిల్ 1974
(4) పి యు సి నవంబర్ 73 ఆర్ట్స్ అండ్ కామర్స్)
(5) ఉస్మానియా మెడిక్ నవంబర్ 73 లేదా ఏప్రిల్ 74
(6) ఎస్ ఎస్ సి నవంబర్ 73

ప్రాస్పెక్టసులకు స్వయంగా సంప్రదించండి లేదా ఫోన్ 34983 లేదా మనియార్డరు ద్వారా రు: 1/- పంపండి

పిపుల్స్ ట్యుటోరియల్ కాలేజి
గన్‌ఫౌండ్రి రోడ్: హైదరాబాద్

మెటాసిస్టాక్స్

నిజమైన సిస్టమిక్ కీటక సంహారిణి
ఈ క్రింది చీడపురుగులను గొప్పగా నాశనం చేస్తుంది.



సారాన్ని పీల్చే ఇతర పురుగులు

మెటాసిస్టాక్స్ ఎక్కువ కాలం విలువయింది బాగా పని చేస్తుంది. అందుచే పంటను కోయడానికి 2 వారములు ముందు మాత్రమే చల్లాలి. ప్రతి పీపాతో వుండే కరపత్రాన్ని చదివి అట్లే వాడండి

మెటాసిస్టాక్స్
సారాన్ని పీల్చే అన్ని చీడపురుగులను నివారిస్తుంది

BAYER నాట్యాతగల బేయర్ క్రిమిసంహారక మందులు

(ఎ)562 (760)



భారతదేశానికి ప్రథమ దేశీయ
మీటరలాజికల్ రాడార్‌ను ఇచ్చిన

ఎలక్ట్రానిక్స్ పరిణతులు

భారత్ ఎలక్ట్రానిక్స్, భారత వాతావరణ పరిశోధనా శాఖతో కలిసి తుపాన్ హెచ్చరిక, మరియు వాతావరణ పరిశోధన అధునాతనమూ మరియు అతి విశ్వసనీయమైన రాడార్ విధానాన్ని రూపొందించింది. రాడార్‌లద్వారా తుపాన్ హెచ్చరికలు, విలువైన ప్రాణాలను, ఆస్తులను రక్షించగలవు. ప్రధానంగా కోస్తా ప్రాంతాలలో ఉపయోగించబడే ఈ రాడార్ విధానం తుపాన్‌లకు ఎప్పుడూ గురియౌతుండే ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఒక వరప్రసాదిని. బొంబాయిలోని కొలాబాకు చేరువలో 22 మీటర్ల ఎత్తుగల గోపురంపై నెలకొల్పబడే తొలి ఎస్-బ్యాండ్ తుపాన్ హెచ్చరిక రాడార్ విధానం 1973 ఆఖరుకు పని ప్రారంభిస్తుంది. ఐదవ ప్రణాళిక ఆఖరుకు మరి 6 ఇటువంటి రాడార్లు మన తీర ప్రాంతానికి భద్రత కల్పిస్తాయి. విధానాల కల్పన దశనుండి వాటి స్థాపన వరకు పూర్తి పరిణత భాధ్యతకు బి.ఇ.ఎల్.చే పట్టింది.

మెగావాట్ శక్తి, సూక్ష్మాతి సూక్ష్మగ్రాహక రిసీవర్ పరంపరగల ఈ తుపాన్ హెచ్చరిక విధానం 500 కిలోమీటర్ల దూరం మేరకు వాతావరణ పరిస్థితులను కనిపెట్టగలదు. పైర్లపై కంట్రోల్, విజయవంతంగా కార్యకలాపాల నిర్వహణకై అత్యంతధునాతనమైన సాంకేతిక నైపుణ్యాంగలిగి ప్రసారంలోను, దోషగ్రహణ సౌకర్యాలలోను, అత్యంత నమ్మకమైనదిగా, మితవ్యయంతో కూడినదిగా నిర్మించబడిన ఈ విధానం ఎలక్ట్రానిక్స్ అభివృద్ధిలో కొంగ్రొత్త పోకడలతో ప్రపంచంలోనే ఎంతో పురోభివృద్ధిగాంచిన ఇట్టి విధానాలలో ఒకటిగా రాణిస్తుంది.





ఏంటెన్నా నెలకొల్పబడే విశాలమైన టైటర్‌డ్రస్ రాడోమ్, జీభత్స గాలివానలలోకూడ యుక్తాంగం చక్కగా, నిశ్చలనీయంగా పనిచేసేటట్లు చూడగలుగుతాంది. బెంగుళూరులోని నేషనల్ ఏరోనాటిక్స్ లాబొరేటరీ రూపొందించిన ఆరు మీటర్ల వ్యాసం గలిగిన ఈ రాడోమ్, కొత్తగా సంబంధంవుండుచున్న ప్రాంతాలలో దేశీయ రూపకల్పనలలో బి.ఇ.ఎల్. గావించిన నిరంతర కృషి ఫలితమే.

తన విధానాల రూపకల్పన మరియు ఇంజనీరింగ్‌లలో అత్యధిక పరిమాణంలో ఆధునీకరణ బి.ఇ.ఎల్. లక్ష్యం ఫలితమే ప్రస్తుతం విజయవంతంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఎక్స్-బ్యాండ్ తుపాన్ హెచ్చరిక రాడార్ల నిర్మాణం, అత్యంత ఆధునికమైన ఎం.ఐ.సి. సాంకేతిక పరిజ్ఞానంతో రూపకల్పన గావింపబడుతున్న మీసమేదర్ (మిల్లీ టిస్వైస) ఎక్స్-బ్యాండ్ రాడార్, ఎక్స్-బ్యాండ్ తుపాన్-హెచ్చరిక రాడార్ భారతదేశం ఎంతటి ఆధునాతనమైన ఎలక్ట్రానిక్స్ యుగంలో ప్రవేశించిందో నిరూపించే పెక్కునిదర్శనాలలో ఇవి కొన్ని మాత్రమే.

బి.ఇ.ఎల్. ఎలక్ట్రానిక్స్ విధాన పరంపరలలో ఈ మీటరలాజికల్ రాడార్లు ఒక భాగం మాత్రమే. రక్షణ, వినోదం, పరిశ్రమలు, విద్య మున్నగు రంగాలలో బి.ఇ.ఎల్. నాచిస్తున్న ఎదతెగని రూపకల్పనలు, అభివృద్ధి పథకాలు ఎలక్ట్రానిక్స్ పరిభాషలో వేగంగా మారుతున్న సాంకేతిక మార్పులతో పోటీ పడుతున్నవి. ఫలితం భవిష్యత్తులో ఎట్టి సవాళ్ళనైనా ఎదుర్కొనేందుకు విస్తారమైన ఎలక్ట్రానిక్స్ విధానాల సామర్థ్యం.

ఇప్పుడు

భారతదేశానికి సంపూర్ణ ఎలక్ట్రానిక్స్ విధానాలసామర్థ్యాన్ని అందజేస్తోంది

BEL భారత్ ఎలెక్ట్రానిక్స్ లి.

AIYARS-BEL-1773 TEL

Dreamland

రోజూ 3-30 6-30, 9-30

ఎ క్యాండిడేట్ ఫర్ ఏ కిల్లింగ్ (కలర్)

అదనపు ఆకర్షణ "రిహార్సో" పెద్దలకు మాత్రమే

విజయవంతమైన 14వ సంయుక్త వారం

పట్టాభిరామ్ సమర్పణలో పుట్టినిల్లు మెట్టినిల్లు

వెంకటేశ్ సత్య
ఎయిర్‌కండిషన్డు అల్వాల్
హైదరాబాద్
రోజూ 2-30 6-00 9-30

12వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-45 6-15, 9-30
అంబికా పిక్చర్స్ కంబైన్స్
భక్త తుకారాం
(ఈస్ట్‌మన్ కలర్)
కా॥ వాగేశ్వరరావు, అంజలీదేవి శివాజీ గణేశన్ వగైరా
శాంతి ఎయిర్‌కూల్డ్ రాజేశ్వర్
(హైదరాబాద్) సికింద్రాబాద్
మోతీమహల్-సంగారెడ్డి
—లక్ష్మి రిలీజ్

6వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30 6-15 9-30
కృష్ణ సమర్పించు పద్మాలయా పిక్చర్స్
దేవుడు చేసిన మనుషులు
(తెలుగు పూర్ణ సంగీత చిత్రం)
బసంత్ చిత్రాణి
హైదరాబాద్ సికింద్రాబాద్
నరోజ్ రామవమహల్ అశోక్
(వరంగల్) ఖమ్మం (విశాఖపట్నం)
—శ్రీ తారకరామా రిలీజ్

రేపే అడ్వాన్స్ బుకింగ్:
అన్ని థియేటర్లలో ఉ: 11-00 నుండి 1-00గంటల పా: 4-00నుండి 6-00గంటలు

టి వి పిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
"అనామిక"
(ఈస్టుమన్‌కలర్)
సంజీవకుమార్, జయబాదురి

24 8-73 శుక్రవారం రోజు విడుదల

రాయల్ శ్యామ్
సుధ సంగీత్

శుక్ర, శని, ఆది 4 ఆటలు:
మ: 12-30, 3-30 6-30 9-30

నేడే చూడండి నేడే చూడండి



దీపక్ రీగల్ అంజలి
నేడు 4 ఆటలు: ఉ: 11 30,2-30 6-00 9-30
నేడు 4 ఆటలు: ఉ: 10-30 2-15 6-15 9-30
అడ్వాన్సు బుకింగ్: దీపక్: ఉ 11-00 నుండి 1-00 గంట పా: 3-30 నుండి 6-30
అంజలి: ఉ: 11-00 నుండి 1-00 గం.
రీగల్: ఆటల వేళల్లో
కాకతీయ-వరంగల్ నటరాజ్-మహబూబ్‌నగర్

సుదర్శన్
ఎయిర్ కండిషన్డు
నేడు ఉదయం 11-15 గంటలకు
జై జవాన్
శ్రీలకు పరిమిత ప్రత్యేక సౌకర్యం కలదు
50 పైసలు

29వ సంయుక్త వారం

సురేష్ మూవీస్
జీవనతరంగాలు
విజయలక్ష్మి-అమీర్‌పేట
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
శ్రీనివాస్-రామవరం దాపురం
శ్రీనివాస్ వెంకటేశ్వర
మిర్యాలగూడ సంగారెడ్డి
జగదాంబ-ఇల్లందు
అశోక్-మెదక్ విక్టరీ సిద్దిపేట

నేడే చూడండి
రాజ్‌శ్రీ వారి
"కచ్చేదాగే"
(ఈస్టుమన్‌కలర్) పెద్దలకు మాత్రమే
నేడు 4 ఆటలు:
మా॥ 12-00, 3-15 6-30, 9-30
అశోక్ స్కైలైన్
మీరా ఆషా నటరాజ్
70 ఎమ్ ఎమ్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్
ఉ॥ 11-00 నుండి 1-00 గంట
పా॥ 4-00 నుండి 6-00 గంటలు

నేడే చూడండి
కోషిష్
(ఫ్యూజికలర్)
సంజీవకుమార్, జయబాదురి
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30
సంగీత్ 70ఎమ్ ఎమ్
ఎయిర్ కండిషన్డు, సికింద్రాబాద్

33వ సంయుక్త వారం

అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైజస్
శారద
కా॥ శోభనబాబు శారద జయంతి
(ప్రభాత్-హైదరాబాద్)
రోజూ 3-00' 6-15, 9-30
అప్సర-(లాల్‌దర్వాజ)
రోజూ 11-00 2-30, 6-00, 9-30 గం

11వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2-45 6-15 9-30
శ్రీబాలాజీ కంబైన్స్
స్నేహబంధం
(తెలుగు)
కా॥ కృష్ణ జమున, కృష్ణంరాజు శ్రీలక్ష్మి రాజబాబు వగైరా
సుదర్శన్ సెలెక్ట్
ఎయిర్‌కూల్డు హైదరాబాద్ బొల్లారం
వెంకటేశ్వర-సంగారెడ్డి
—అన్నపూర్ణ రిలీజ్

నేడే చూడండి
సంజయ్ చిత్రాస్.
నేను-నా దేశం
సాగర్ రహత్ ప్యారడైజ్
రోజూ: 11-00, 2-30, 6-00 9-30
రామ పిక్చర్‌ప్యాలెస్ సుందరీ
వరంగల్ విశాఖపట్నం ఖమ్మం
రహత్‌రేట్లు: రు 2-60, 1-80 1-20, 0-70

4వ సంయుక్త వారం

డి షా సమర్పించు ఎస్వీర్ మూవీస్
ధంకీ
(ఈస్ట్‌మన్ కలర్)
లత-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

నేడే చూడండి
డిలక్స్ పిలిమ్స్
"ఇంతెజార్"
జమరుద్-హైదరాబాద్
ఆటలు: 3-30 6-30, 9-30
ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

11వ సంయుక్త వారం

రూంటి సమర్పించు
కోమత్
(ఈస్టుమన్‌కలర్)
రామకృష్ణ 35 ఎం ఎం
రోజూ 3 ఆటలు 3-15 6-30 9-30

19వ సంయుక్త వారం

పవన్ మూవీస్
జంజీర్
(ఈస్టుమన్ కలర్)
విక్రాంతి
ఎయిర్‌కండిషన్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-15 6-30 9-30

17వ సంయుక్త వారం

శక్తి పిలిమ్స్
అనురాగ్
(ఈస్టుమన్‌కలర్)
దిల్‌షాద్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు 3-30 6-30, 9-30
శ్రీలకు ప్రత్యేక బుకింగ్

9వ వారం

నేరము-శిక్ష
రోజూ 2-30 6-00 9-30
బాలాజీ అలంకార్
ముషీరాబాద్ సికింద్రాబాద్
దుర్గ వెంకటలక్ష్మి విజై
వరంగల్ ఖమ్మం విశాఖపట్నం

నేడే చూడండి
రాజ్‌శ్రీ వారి
'దో చోర్'
(ఈస్టుమన్‌కలర్)
సంగీతం, ఆర్ డి. బర్మన్
ధర్మేంద్ర, తనూజ. కె ఎన్.సింగ్,
మోహన్‌చోటి
మినర్వా-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 3-15, 6-15, 9-30

37వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
తాత-మనవడు
కా॥ యన్ వి. రంగారావు రాజబాబు
విజయ నిర్మల, అంజలీదేవి.
స్వామి-సరూర్‌నగర్
జవహర్ హనుమాన్‌టాకీస్
జగిత్యాల కమ్మరపల్లి
దిల్‌కుష్-బోధన్
శ్రీ తారకరామా రిలీజ్

తెలుగులో 'కాబులీవాలా' చిత్రం నిర్మాణం

లోగడ డాక్యుమెంటరీలు నిర్మించి "నగర వధ లో భాగ్య నగరం" అనే డాక్యుమెంటరికి స్వర్ణనంది అవార్డుకూడా పొందిన ఆర్ వి రమణమూర్తి తన లలితశ్రీ పిక్చర్స్ బేనర్ కింద రవీంద్రుని "కాబులీవాలా" కథ ఆధారంగా తెలుగులో పూర్తిస్థాయి కథాచిత్రాన్ని నిర్మించ తలపెట్టి శుక్రవారంనాడు పత్రికాగోష్ఠిలో పాల్గొన్నారు

యస్ వి రంగారావు ఇందులో కాబులీవాలా పాత్ర ధరిస్తారని, కె పత్మాగారి దర్శకత్వం వహిస్తారని ఆయన తెల్పారు బాలికపాత్ర తన కంటా ఎవరినీ ఎంపిక చేయలేదని, మిగతా పాత్రలలో పరిశ్రమలోని పెద్ద తారలే అతిథి నటులుగా నటిస్తారని అన్నారు

మంటపాల సంగీతదర్శకత్వం వహిస్తారని ఆయనే రచించిన ఒక గేయాన్ని ఇందులో చేరుస్తారట మాటింగ్ కార్యక్రమాలు జనవరినుండి ప్రారంభించదలచినట్టు చిత్రాన్ని హైదరాబాదులోనే నిర్మించదలచినట్టు ఆయన తెలిపారు.

"అనామిక"లో జయబాదురి సంజీవకుమార్

"అనామిక" ఈనెల 24వ తేదీన విడుదల

టి వి పిలిమ్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'అనామిక' ఈనెల 24వ తేదీనాడు జంటనగరాలలోవిడుదలవుతున్న దిష్ట్రిబ్యూటర్లలో సంజీవకుమార్ జయాబాదురి ముఖ్యపాత్రధారులు తాహిర్‌హుసేన్ నిర్మాత ఆర్ యులాని దర్శకుడు ఆర్ డి బర్మన్ సంగీత దర్శకుడు

లేలాండ్ అమ్మకం

లేలాండ్ మోడల్ 1964 పూర్తిగా ఒవర్‌హాల్ చేసింది కొత్త టైరు కొత్త విండ్ షీల్డు ఒకరిమాల్డ్ ఎయిర్ బేగ్ పూర్తి ఇన్సూర్డ్ మూడురాష్ట్రాలు పర్మిట్‌తో అమ్మకానికి సిద్ధంగా వున్నది సంప్రదించండి గుప్త బ్రదర్స్ బేగంబజార్ హైదరాబాద్- ఫోన్: 48752నివాసం: 41741
(JAMSHEED)

ప్రభాత్
రోజూ ఉ: 11-30 ఆట
టక్కరి దొంగ-చక్కని చుక్క
తదుపరి చిత్రం సర్వర్ సుందరం

సంగీత్ వెంకటేశ్
ఉ॥ 11-30 10-00 గం॥
భారత్ విలాస్
(తమిళం)

శాంతి-(హైదరాబాద్)
నేడే చూడండి
ఉదయం 11-15 గం.
నాగరహావు
(కన్నడ-కలర్)

ప్రకాష్-మంగళ్‌హాట్
నేడే చూడండి
ఉదయం 11-30 గం.
పవిత్ర హృదయాలు

9వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 3-00, 6-30, 9-30
నవోదయ ఆర్ట్ పిక్చర్స్
జగమేమాయ
తెలుగు (పెద్దలకు మాత్రమే)
సంగం-ఎయిర్ కండిషన్డు, హైదరాబాద్
—లక్ష్మి రిలీజ్

Printed by K. R. Pattabhiram B.A to: the Proprietors of The Deccan Chronicle, Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry

చిత్రభూమి

ప్రేక్షకుల అభిరుచినిబట్టే చలనచిత్రాల నిర్మాణం

—కృష్ణ

నటుడు కృష్ణ నగరానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని "దేవుడు చేసిన మనుషులు" పబ్లిసిటీరాయుడైన శ్రీ తారకరామా విలేకరులతో ఒక అభిప్రాయగోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు

ఈ కార్యక్రమంలో ప్రశ్నలకు సమాధానమిస్తూ కృష్ణ మాట్లాడుతూ చిత్రాలు ప్రేక్షకులను సంస్కరించజాలవని ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగానే పరిశ్రమలో వారు చిత్రాలు నిర్మిస్తారని అన్నారు.

"దేవుడు చేసిన మనుషులు"లో ఒక కుటుంబాన్ని తీసుకుని ఆ కుటుంబసభ్యులు పరంగా వి గహాలు దొంగరవాణా వ్యాపారం చేస్తున్న ముఠాకార్యకలాపాలను చూపామని ఆయన వివరించారు ఇది కేవలం వ్యాపార దృష్టితో నిర్మించిన చిత్రమని ఇదివరకు తలుగులో ఏ చిత్రానికి రానంత ఆదాయం దీనికి వస్తున్నదని తెలియపరచారు

చిత్ర నిర్మాణంలో సాంకేతిక అంశాలపట్ల చూపుతున్న శ్రద్ధ, కథ విషయంలో చూపడంలేదన్న విమర్శలో కృష్ణ ఏకీభవించలేదు కథ కోసంబాగానే శ్రమిస్తున్నామని అన్నారు

ఈ ఇష్టాగోష్ఠికి నటుడు కాంతారావు కవులు అరుణ దాశరథి లాయా గహణ దర్శకుడు వి యస్ ఆర్ స్వామి విజయవాడ తారకరామా సంస్థ భాగస్వామి వి శేషగిరిరావు కృష్ణ సోదరులు ఆదిశేషగిరిరావు హనుమంతరావు హాజరయారు

చిత్రనిర్మాణంలో పడిన శ్రమ గురించి నటుడు కాంతారావు వివరించారు

శ్రీ తారకరామా మేనేజర్ వీరభద్రరావు అతిథులకు స్వాగతం చెప్పారు

'కోడెనాగులోళ్ళు' ఆత్రేయ

'నాగరహావు' కన్నడ చిత్రం ఆధారంగా 'కోడెనాగు' అనే పేరుతో తెలుగులో ఈస్టుమన్ కలర్‌లో ఎం ఎస్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రంలో ఆదర్శ ఆత్రేయ ముఖ్య పాత్రధారులు కథానాయకుడు చంద్రకళ లక్ష్మి ముఖ్య పాత్రలను నిర్వహిస్తున్నారు. ఇతర పాత్రలలో రాజబాబు ముక్కామల, నిర్మల, శ్రీరంజని, రామన్న పంతులు, ఉన్నారు

ఆదర్శ ఆత్రేయ సంభాషణలు వ్రాశారు ఆత్రేయ మల్లీమాం పాటలు వ్రాశారు పెండ్యాల సంగీత దర్శకుడు కె యస్ ప్రకాశరావు దర్శకుడు చంద్రగిరి కోటలో ఈ చిత్రానికి ఔట్‌డోర్ దృశ్యాలు చిత్రీకరించారు.

కృష్ణ శోభన్ ప్రొడక్షన్స్ "మమత"లో కృష్ణ జమున కృష్ణ రాజు తదితరులు

హిందీలో అరంగేట్రం

'అరంగేట్రం' తమిళ చిత్రం ఆధారంగా మద్రాసు కళా కేంద్రంవారు హిందీలో నిర్మిస్తున్న చిత్రానికి లతా మంగేష్కర్ పాడిన పాటను ఇటీవల రికార్డ్ చేశారు జావేద్ అక్తర్ ఆ పాట వ్రాశారు

పాలు దొరుకును
తాజాగా పితికిన ఆవు లేక గేదెపాలు ఉదయము సాయంకాలము క్రింది చిరునామాదగ్గ లభించును సతార్‌బాగ్ నుబుష్ టాకీస్ దగ్గర ముషీరాబాద్, హైదరాబాద్ (ఆం. ప్ర.)
(Khan & Sons)

హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు,
ముకరంజాహిల్స్ హైదరాబాద్-500001
మార్పుచేసిన ప్రకటన
నెం 1884/ఇ1/78-2 తేది 14-8-78
ఇంతకు ముందు యిచ్చిన 8-8-71తేదీ మెమోకు పూర్వం పాతనిబంధనల ప్రకారం రతిష్ఠరయివున్న ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డు కం టార్టర్లందరు 30-9-78తేదీలోపు హౌసింగ్స్ నెం. 1884/ఇ1/78-1 తేది 24-5-78 ప్రకారం రిజిస్ట్రేషను చేయించుకోవలసిందిగా ఇందుమూలమున తెల్పడమైనది. రిజిస్ట్రేషనుకు పూర్వపద్ధతిని దిగువ తెల్పిన వారి కార్యాలయంనుండి పొందవచ్చును.
ఆర్ ఎస్. మార్కాండం,
హౌసింగ్ ఇంజనీర్

ప్రకటన
1978-74 సంవత్సరంలో ఇంటి గేటెడ్ ఎమ్ బి బి. ఎస్. మొదటి సంవత్సరానికి ఉస్మానియా గాంధి మెడికల్ కాలేజీలలో ఎడ్మిషనుకు ఎంట్రన్సు పరీక్ష ఇంతకు ముందు ప్రచురించిన ప్రకారం 26-8-78 తేదీన ప్రారంభించబడును దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 18-8-78 తేదీన ప్రారంభించబడును. దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 18-8-78 వుండెను.
పట్టుకున్న పాతి ధ్యాల దృష్ట్యా దరఖాస్తులు పంపే ఆఖరు తేదీని 20-8-78 మధ్యాహ్నం 4-00 గంటలవరకు పొడిగించబడింది దరఖాస్తులు రెండు కాలేజీల పిన్ పాల్స్ కార్యాలయంలో 19-8-78 అదివారంతోసహా ప్రతి రోజు ఉదయం 10-00 నుండి సాయం కం 4-00గంటల మధ్యన అంగీకరించబడును
దరఖాస్తుల వెంట దిగువ తెల్పిన డాక్యుమెంట్లు జతపరుచవలెను
1 రు. 30/- చలాన్ "XXIII మెడికల్. ఏ మిసెలీనియస్. మెడికల్ కాలేజీలు" ఎకౌంటు పద్దు కింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ప్రభుత్వ ట్రెజరీలో చెల్లించవలెను
2 రు 5/- చలాన్ ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ పేర చెల్లించవలెను
3 రుజువుచేసిన మార్కుల మెమోరాండం కాపీలు.
4. షెడ్యూల్డు తరగతి/జాతి వెనుకబడ్డ వరాం వివయంలో రెవిన్యూశాఖలో తహసిల్దార్ పదవికి తక్కువ లేనట్లు అధికారి యిచ్చిన సర్టిఫికెట్
నివాసము పుట్టిన తేది సర్టిఫికేట్ వయస్సు, సర్టిఫికెట్ పొందులలో విద్యార్థులకు ఇబ్బంది కలుగు దృష్ట్యా వారు తమ దరఖాస్తులను నిర్ణీత తేదీకి పంపించి దిగువ తెల్పిన డాక్యుమెంట్లను 22-8-78 తేదీ మధ్యాహ్నం 4-00 గంటలవరకు పంపవచ్చును
1 నివాసపు సర్టిఫికేట్ 2 పుట్టినతేది సర్టిఫికేట్ 3 వయసు సర్టిఫికేట్
మిగతా డాక్యుమెంటు అవగా తల్లిదండ్రు ఆదాయం సర్టిఫికేట్ దరఖాస్తుపారం పంపించుటకు కోరినట్లు వారిని అభ్యర్థి కాలేజీలో పవేశించు సమయంలో చూపించవచ్చును
కె. రమేష్‌పాయ్
వైద్య ఆరోగ్య పరిశీలకుల అధికారి
ఆ ప్ హైదరాబాద్
DIPR & T-621/73.

35సం॥ అనుభవం
నీలి బీజము బుడ్డలు బీజకుళ్లు
మొదలగు వాటికులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
అండ్ అనుపత్రి
గౌలిగూడ సంయ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

"హోమియో మంత్లీ జర్నల్"
తెలుగులో ఇంగ్లీషు, తెలుగులో విలువగల హోమియో మాసపత్రిక పాఠంలో శ్రేష్ఠ సంచిక వెయ్యికు ఒక రూపాయి ఖరీదుగా పంపగలము
దేశము తరఫ ఏజెంట్స్ కావలెను వేడి బాయిండ.
ఎడిటర్
A42, S.D.P. కాలనీ
హైదరాబాద్-37. ఎ. పి
(R-6400)

శుభవార్త!
డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు మధుమేహము, రక్తపోటు, కుష్ఠు బొల్లి త్యాన్సరు సంతానము లేని వారుకూడ శ్రీ యోగిగారి శాయకిల్ప చికిత్స వల్ల సంపూర్ణ ఫలము బడయగలరు ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగి పోవుటయే గాక నూతనయవ్వనముకలుగును
వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు 2-00 M.O. పంపవలెను.
శ్రీ యోగాశ్రమము
పెద్దపల్లి పోస్టు
కరీంనగర్ జిల్లా

రాష్ట్రంలో ఇరిగేషన్ పథకాల ప్రగతి

అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలో వివరణ

హైదరాబాద్ ఆగస్టు 18 యు ఎన్ ఐ రాష్ట్రంలో గత అరువేళ్లలో రాష్ట్రపతి పాలనలో భారీ మధ్యతరహా చిన్నతరహా నీటిపారుదల పథకాల అమలు విషయంలో గణనీయమైన ప్రగతిని సాధించినట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన నివేదిక తెలియజేసింది

1978-74 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళిక ముసాయిదాలో 105కోట్ల రూపాయల అర్థుతు సూచించినప్పటికి, 91కోట్ల 50 లక్షల వ్యయాన్ని మాత్రమే ప్రణాళికా శాఖ మంజూరు చేసి దని, కాని అదనపు వనరుల పరిస్థితి ఇదమిద్ధంగా తేలనందున ప్రణాళికా వ్యయాన్ని 87కోట్ల 59 లక్షలకు కుదించవలసి వచ్చిందని ఆ నివేదిక తెలియజేసింది

ప్రణాళికా వ్యయంలో 60 శాతం నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు కేటాయించినప్పటికి పలు విద్యుచ్ఛక్తి నీటిపారుదల పథకాలకు నిధులు కొరవడుతున్నాయని ఆ నివేదిక పేర్కొన్నది

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనంగా 5 కోట 69 లక్షలు వెలిగడ్డ కాళాపూర్ కాలువ, స్వర్ణ ప్రాజెక్టులకు మరో 1 కోటి 60 లక్షలు కేటాయించడం ద్వారా 1974 జూన్ నాటికి అదనంగా 89 వేల హెక్టార్ల వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహించే వీలుకలుగుతున్నదని ఆ నివేదిక తెలియజేసింది

దిగువ సీలేరు జల విద్యుత్ శక్తి పథకంలో 1974 జూన్ నాటికి మొదటి విద్యుదుత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించడానికి వర్తమాన సంవత్సరంలో అదనంగా 8 కోట్ల రూపాయలు కేటాయించినట్లు కూడా ఆ నివేదిక తెలియజేసింది

తెలంగాణాలో పథకాల విద్యావ్యాప్తి ఉద్యమం

న్యూఢిల్లీ ఆగస్టు 18 [పి టి ఐ]

తెలంగాణాలో పథకాల విద్యావ్యాప్తి ఉద్యమంవల్ల రెండువేలకు కాలంలోపే 4వేల మందికి తదవడం జాయడం వచ్చినదని యీ ఉద్యమానికి ఇంకా పదూరిగా జరిగిన పని స్వతంత్ర పార్టీ నాయకులు పార్లమెంట్ సభ్యులు విద్యామంత్రి శ్రీ ఎం రత్నస్వామి విలేకరులతో చెప్పారు

66 గ్రామాలలో అమలుచేస్తున్న యీ ఉద్యమం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్యక్రమాల నిధులతు కూడా తోడ్పడుతుందని ఆయన చెప్పారు

మహబూబ్‌నగర్‌లో తేనెటీగల పెంపకానికి, పాడి ఉత్పత్తుల విక్రయానికిగాను ఒక సహకార సంఘాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన చెప్పారు

శ్రీ రాయపాటి వెంకటరావు యీ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ యీ పథకానికి 45 వేల మంజూరు చేసినది.

మదన్ సెగల్‌కు సన్మానం

హైదరాబాద్ ఆగస్టు 18

మదన్ సెగల్‌కు యునాస్కో సాంస్కృతిక సంస్థ యీనెల 18వ తేదిన సన్మానం చేసినది సయ్యద్ షర్షిద్ వాసీ అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
సికింద్రాబాద్ డివిజన్
టెండర్ నోటీసు నెం: 5
పనియిదార్లనుండి సీలువేసిన టెండర్లు 26-8-78 సాయంత్రం 4-00 గంటలకు తీసుకొని విలయితే అదేరోజు సాయంత్రం 4-15 కు తెరవబడును. దరఖాస్తు పైరం మున్సిపల్ ట్రెజరీలో 24-8-78 మధ్యాహ్నం 12-30 కు దర్శించవలెను
టెండర్ డాక్యుమెంట్ల ఖరీదుకు క్యాష్ రసీదుల దరఖాస్తుల వెంట జతపరచి 20-8-78 మధ్యాహ్నం 12-30 లోపు అంగీకరించబడును టెండర్ షెడ్యూల్స్ దిగువ సంతకంచేసిన వారి నుండి 23-8-78 తేది మధ్యాహ్నం 3-00 నుండి 5-00 గంటల మధ్యన పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	దరావతు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు
(1)	సికింద్రాబాద్ డివిజన్ ఎమ్. స హెచ్ స్టోర్సులో స్వచ్ఛమైన పగిలిన పరవరా అండ్ తెలివరి.	66,600/-	1,670/-	5-15

(కె వసంతరావు)
అడిషనల్ సిటీ ఇంజనీర్
ఎమ్ సి హెచ్ సికింద్రాబాద్